



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 15 అక్టోబర్ 2025

పేజీలు 8




# క్రీడలలో కింగ్

ప్రభుత్వ కొలువు కోసం పట్టు వదలని విక్రమార్కుడు



క్రీడల కోటాలో కొలువు,,,

## కూలి బిడ్డ,,ఆటలే తన అడ్డా,,

భవిష్యత్తు క్రీడా కారులకు మార్గదర్శకుడు,,

### -గర్వించదగ్గ క్రీడాకారులను చేయడమే లక్ష్యం,,, -వ్యాయామ ఉపాధ్యాయుడు శివాజీ నాయక్



కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని ఎప్పుడో పెద్దలు చెప్పిన మాటను వంట పట్టించుకోని, తన లక్ష్యం వైపు ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, ఎన్ని అవమానాలు ఎదురైనా, సమయానికి తిండి లేకపోయినా, సరైన వసతి లేకపోయినా అనుకున్నది సాధించి ఎంతోమంది క్రీడాకారులకు పూర్తిగా నిలిచారు సాఫ్ట్ బాల్ క్రీడాకారుడు, కోచ్ మరియు నూతన ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడు నానావత్ శివాజీ నాయక్. అనంతపురం జిల్లాలో జన్మించి కడప జిల్లాలో విద్యనభ్యసించి, క్రీడాకారులుగా ఓనమాలు దిద్దుకుని నేడు ఇండియాలో సాఫ్ట్ బాల్ క్రీడాకారులందరూ టక్కున గుర్తుపట్టడమే కాకుండా, అందరి మన్ననలు పొందిన ఏకైక క్రీడాకారుడు శివాజీ నాయక్. ఒక సాధారణ కూలీ బిడ్డ నేడు ప్రభుత్వ కొలువు సాధించి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఎక్కడో మారుమూల తాండ, చదువు కోసం వందల కిలోమీటర్లు చిన్నప్పుడే వచ్చేసిన పరిస్థితి. కొత్త ప్రాంతం. అయితేనేమ్ క్రీడలతో గెలుపోటములతో పాటు క్రీడా స్ఫూర్తిని వంట పట్టించుకోని తన భవిష్యత్తు క్రీడల్లోనే ఉందని గ్రహించిన ఒక తండా బిడ్డ నేడు ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడిగా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించి ఎంతో మంది క్రీడాకారులకు ఆదర్శమయ్యారు. శివాజీ నాయక్ పేరు చెబితే మిగతా 2లో







## జగనన్న లేఔట్‌లపై నిజాలు నిగ్గు తెలుస్తాం..

### -అనర్హులను గుర్తించి పట్టాలు తొలగిస్తాం

### -రాజంపేట తహసీల్దార్ పీర్ మున్నీ

**రాజంపేట,మేజర్ న్యూస్:** జగనన్న లే ఔట్లలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తున్నా యని, అయితే ఈ ఆరోపణలు రాక మునుపే తమకు గత ప్రభుత్వం లో జగనన్న లేఔట్ లలో ఉన్న అర్హులు అనర్హుల పై కొందరు పిర్యాదు చేశారని,ఇప్పటికే లే ఔట్ల విషయం లో ప్రతి పట్టా పై విచారణ కొనసాగుతుందని రాజంపేట తాహసిల్దార్ పీర్ మున్నీ తెలియజేశారు.జగనన్న కాలనీలలో ప్రభుత్వపరంగా అన్నివిధాల విచారించి అర్హులకు పట్టాలు అందించారని,ప్రతి పట్టా కు సంబంధించి సమాచారం ఉందని,పట్టా పొందిన వారు అమ్ముకుంటే అది అధికారుల తప్పు కాదని,ఒక వేళ ప్రభుత్వ స్థలాలకు చట్ట వ్యతిరే కంగా అనుమతులు ఇచ్చి ఉంటే తప్పని,అలాంటి వ్యవహారాల పై కూడా విచారణ చేస్తున్నామని, గత ప్రభుత్వం సచివాలయాల ద్వారా జగనన్న కాలనీ లలో ప్లాట్లను రిజిస్టర్ చేశారని,అందుకే రాజంపేట పరిధిలోని అన్ని లే ఔట్ల లలో ఉన్న పట్టాల పై



విచారణ చేసి అనాథరైజ్డ్ పట్టాలను తొలగించి అర్హులకు అందజేస్తామని, ఇందులో ఎంతటి వారు ఉన్న, ఎవరు ఉన్న ఉపేక్షించబోమని ఆమె తెలియజేశారు.అతి త్వరలో అన్ని పట్టాల పై నిజాలు బయటకు వస్తాయని,ఇందుకు ఇప్పటికే రెవెన్యూ సిబ్బంది పని చేస్తున్నారని,జగనన్న కాలనీ ల విషయం లో పట్టాలు ఇచ్చే సమయంలోనే జాబితా సిద్ధం అయ్యిందని,తర్వాత ఎటువంటి మార్పులు చేర్పులకు ఆస్కారం లేదని ,అలా ఉంటే మాత్రం చర్యలు తప్పవని తెలిపారు.




# నాణ్యతా,,, నాసిరక మా,,

**-తారు రోడ్డు సరే,, సిమెంట్ రోడ్డు సంగతి ఏంటి?**

**-చిట్వేల్ - రైల్వే కోడూరు సిమెంట్ రోడ్లపై అనుమానాలు**

**-దిద్దుబాటు చర్యలు చేస్తున్నట్లు గుసగుసలు,,,**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఎన్నో సంవత్సరాలుగా అటు కోడూరు ప్రజలు, ఇటు చిట్వేలు ప్రజలకు అందని ద్రాక్ష గా ఉన్న రైల్వే కోడూరు చిట్వేల్ రోడ్డు డబల్ రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయి. మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ కూడా తారు రోడ్డు పనులను పరిశీలించారు. అయితే గ్రామాల వద్ద వేసిన సిమెంట్ రోడ్లపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. సిమెంట్ రోడ్లలో మంచి నాణ్యతతో వేశారని, అనుకున్న దానికంటే మెరుగ్గా పనిచేశారని అధికారులు చెపుతున్నా క్రింది స్థాయిలో మాత్రం అధికారల మాటల్లో ఉన్నంత నాణ్యత లేదని పలు ఆరోపణలు వస్తున్నాయి. ఇదే విషయాన్ని ఇప్పటికే కొందరు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం, మరికొందరు విజిలెన్స్ ఎంక్వయిరీ వేస్తే సిమెంట్ రోడ్ల నాణ్యత ఎంతో అర్థమయిపోతుందని, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతుండడంతో అసలు చిట్వేలి, రైల్వే కోడూరు మధ్య వేసిన సిమెంట్ రోడ్లపై నాణ్యత లేక నాసిరకమా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే సాక్షాత్తు కలెక్టరే వచ్చి జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించడంతో సిమెంట్ రోడ్ల నాణ్యత ను కూడా రైల్వే కోడూరు నియోజవర్గ స్థాయి అధికారులతో కాకుండా విజిలెన్స్ అధికారులతో తనిఖీ చేయిస్తే అన్ని నిజాలు బయటకు వస్తాయని పలువురు తెలియజేస్తున్నారు. ఇటీవల అధికారుల తనిఖీల్లో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైందని, అయితే గుట్టు చప్పుడు కాకుండా దిద్దుబాటు చర్యలు చేపడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎన్నో సంవత్సరాల ప్రజల కల ప్రస్తుతం నెరవేరుతున్న సమయంలో రైల్వే కోడూరు చిట్వేలి రోడ్డు నాణ్యతతో వేస్తే నాలుగు కాలాల పాటు నిలిచి ఉంటుందని, ప్రజలు కూడా హర్షిస్తారని, అలా కాకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తే మాత్రం భవిష్యత్తులో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని పలువురు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి ఈ రహదారి కి మోక్షం లభించినట్లే పనులు కూడా ఎటువంటి ఆటంకాలు లేకుండా నాణ్యత నిర్వహించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

**సిమెంట్ రోడ్లలో ఎటువంటి ఇబ్బంది లేదు,,**

చిట్వేలి రైల్వే కోడూరు మధ్య గ్రామాల వద్ద వేసిన సిమెంట్ రోడ్లు అత్యంత నాణ్యతతో ఉన్నాయని ఆర్ అండ్ బి అధికారులు తెలియజేశారు.నాణ్యత లేదని వచ్చే ఆరోపణల్లో వాస్తవం లేదని, తాము అన్ని విధాల పరిశీలించి ముందుకు వెళ్తున్నామని అధికారులు తెలియజేశారు.

# ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ముద్దాయికి 5 ఏళ్ల జైలు

**-3 లక్షల జరిమానా - చెల్లించని పక్షంలో 6 నెలల అదనపు శిక్ష**

**కె.వి పల్లి మేజర్ న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ముద్దాయి గడ్డం రవికి తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడిజె కోర్టు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3 లక్షల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుందని న్యాయమూర్తి ఏ. నరసింహమూర్తి తీర్పు ఇచ్చారు. కేసు వివరాల ప్రకారం - 2018 కె.వి.పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.బి. శివకుమార్ ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వివిధ చట్టాల కింద కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం కోర్టు ముద్దాయి గడ్డం రవిపై నేరం రుజువు కావడంతో శిక్ష విధించింది. ఈ కేసు తీర్పులో కృషి చేసిన రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ. అమర నారాయణ, అప్పటి దర్యాప్తు అధికారి కే.బి. శివకుమార్, ప్రస్తుత ఎస్ఐ వి. చిన్న రెడ్డప్ప, కలకడ సీఐ లక్ష్మన్న తదితరులను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ అభినందించారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేసే వారికి ఈ తీర్పు గుణపాఠంగా మారాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు.




# జాతీయ స్థాయికి యస్‌వికె స్పోర్ట్స్ అకాడమీకీ చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు కు చెందిన ఎస్ వి కే స్పోర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు ఈ నెల 10,11,12 వ తేది బాపట్ల జిల్లా పెట్టురు మండలం లో 69 %ూ+ఖీ% స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 రాష్ట్రా స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న ఎస్ వి కే స్పోర్ట్స్ అకాడమీ కి చెందిన కే. నవ్య శ్రీ %ఖబి16 ఎస్త్ర% , సంధ్య నా %ఖబి16-18 ఎస్త్ర% విభాగంలో బంగారు పథకము సాధించింధని అలాగే పి. శ్రీరామ కస్య పథకము సాధించాడు బంగారు పథకము సాధించిన ఇద్దరు నవంబర్ నెలలో పంజాబ్ లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికెనట్లు కోచ్ శివాజీ తెలీపారు.



# క్రీడలలో కింగ్



**(మొదటి పేజీ తరువాయి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా సాఫ్ట్బాల్ క్రీడాకారులు శివాజీ మనోడే అనేలా అభిమానం చాటుకుంటారు. పేదరికంలో పుట్టి క్రీడలను పుట్టినిల్లుగా చేసుకుని, సాఫ్ట్బాల్ ను అడ్డా గా చేసుకొని జిల్లా,రాష్ట్ర స్థాయి,దేశ స్థాయి లో గుర్తిపు పొందిన శివాజీ నాయక్ నేడు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని ఉర్దూ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టడం తో అక్కడ విద్యార్థులు అదృష్ట వంతులనే చెప్పాలి.



**మెడల్స్ సాధించడంలో దిట్ట,,,**

సౌత్ జోన్ 10 గోల్డ్ మెడల్స్, ఇంటర్ జోనల్ గోల్డ్ మెడల్ , ఫెడరేషన్ కప్ బ్రాంజ్ మెడల్ అండ్ సిల్వర్ మెడల్ .సీనియర్ నేషన్స్ సిల్వర్ మెడల్,36 నేషనల్ గేమ్స్ బ్రోంజ్ మెడల్ సాధించడంతోపాటు 8 సంవత్సరాలు ఏపీ స్టేట్ సాఫ్ట్ బాల్‌టీంకి కోచ్ గా వ్యవహరించడం జరిగింది.

**కోచ్ గాను భళా శివాజీ,,,**

కోచ్‌గా వ్యవవరించినప్పుడు జూనియర్ బాయ్స్‌కి వరుసగా మూడుసార్లు గోల్డ్ మెడల్, ఒకసారి సిల్వర్ మెడల్, సీనియర్ బాయ్స్ కోచ్‌గా ఉన్నప్పుడు సీనియర్ నేషనల్ గోల్డ్ మెడల్, మరెన్నో టోర్నమెంట్‌లలో కోచ్‌గా ఎనిమిది సంవత్సరాలు చేయడం జరిగింది. పాఠశాల స్థాయిలో తన గురువు, ఎస్‌బివిడి సభ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటరమణ, జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ రాజు, మరియు అనేకమంది పెద్దలు, క్రీడా పోషకులు, ఆప్తులు స్నేహితులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో 2025లో జరిగినటువంటి మెగా డీఎస్సీ రాయలసీమ డివిజన్ మొదటి స్థానం, కడప జిల్లాలో మొదటి స్థానం లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించి ఒక సామాన్య కూలీ బిడ్డ నేడు క్రీడలను అడ్డగా చేసుకుని ప్రభుత్వ కొలువు సాధించి క్రీడల్లో రాణించే ఎంతోమంది ఔత్సాహికులకు ఆదర్శంగా నిలిచారు. మొత్తానికి తమ తల్లిదండ్రులు పడ్డ కష్టం తమ బిడ్డలు పడకూడదని, తను సాధించాలనుకున్నది సాధించేదాకా పట్టు వదలని విక్రమార్కుడు శివాజీ నాయక్ సక్సెస్ స్టోరీ ఎంతో మందికి ఆదర్శంగా నిలవాలని మనసారా ప్రతి ఒక్కరూ కోరుకోవాలి.

**శివాజీ నాయక్ క్రీడా ప్రయాణం,,,**

**బేస్ బాల్ 2007 సంవత్సరం ఢిల్లీలో జరిగిన ఎస్జిఎఫ్ఐ అండర్ 14 నేషనల్ ఆడడం జరిగింది.**

**2008 బేస్ బాల్ నేషనల్ మహారాష్ట్ర నందు,**

**2009 బేస్ బాల్ అండర్ 17 చత్తీస్ ఘడ్ లో నేషనల్ ఆడడం జరిగింది.**

**2010 సాఫ్ట్బాల్ ఢిల్లీలో అండర్ 17,**

**2011 సాఫ్ట్బాల్ సౌత్ జోన్ చండీగర్ లో,**

**2012 జూనియర్ నేషనల్ మణిపూర్ లో,2013 లవ్లీ ప్రొఫెషన్ యూనివర్సిటీ పంజాబ్ లో,**

**2014 ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ చండీగర్ లో,**

**2015 వెస్ట్ బెంగాల్ సాఫ్ట్బాల్ సీనియర్ నేషనల్, 2016 సాఫ్ట్బాల్ సీనియర్ సీనియర్ నేషనల్ వెస్ట్ గోదావరి లో, ఫెడరేషన్ కప్ పంజాబ్ యూనివర్సిటీ పంజాబ్ లో,**

**2017 యోగి వేమన యూనివర్సిటీ చండీగర్ లో,**

**2018 సీనియర్ నేషనల్ గోవాలో, సౌత్ జోన్ అనంతపురం ఆర్డిటి స్టేడియంలో,**

**2019 సీనియర్ నేషనల్ మహారాష్ట్ర నాగపూర్ లో,**

**2021 సీనియర్ నేషనల్ అనంతపురం ఆర్ డి టి స్టేడియం లో, సిల్వర్ మెడల్ రావడం జరిగింది .**

**2022 .36 నేషనల్ గేమ్స్ గుజరాత్ అహ్మదాబాద్ గ్రౌండ్ ఆడి మెడల్ సాధించడం జరిగింది.**







# మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపండి

### – పీకేఎం – ఉడా చైర్మనుకు తెలుగుదేశం నాయకుల విజ్ఞప్తి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పలమనేరు, మదనపల్లి, తంబళ్లపల్లి,కుప్పం, పుంగనూరు నియోజకవర్గాల (పీకేఎం – ఉడా) చైర్మన్ డాక్టర్ బి.ఆర్.సురేష్ బాబుని తెలుగుదేశం నాయకులు కోరారు.మంగళవారం రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి,ఏపీఎస్ ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి,9వ వార్డు ఇంచార్జి బాబు నాయుడు,ముదివేడు అయూబ్ బాషా,మోహన్ రెడ్డి,బావాజాన్,కొత్తిండ్లు దొరస్వామి నాయుడు తదితర నాయకులు చైర్మన్ సురేష్ బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీకేఎం – ఉడా ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు మరియు అభివృద్ధి పనుల్లో మదనపల్లి ప్రాంతానికి అధిక ప్రాధాన్యం కల్పించాలన్నారు. అలాగే మదనపల్లి అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక నాయకులు,కార్యకర్తలను కూడా భాగస్వామ్యం చేయాలని చైర్మనుకి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పీకేఎం – ఉడాని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.అనంతరం చైర్మన్ సురేష్ బాబు మాట్లాడుతూ పీకేఎం – ఉడా అభివృద్ధిలో స్థానిక నాయకుల సహకారం ఎంతో అవసరమన్నారు. అందరి సహకారంతో సంస్థను అభివృద్ధిపథంలో నడిపిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# గుంటకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తాను కలిసిన రాచూరి మురళి

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలో రైల్వే పరంగా ముఖ్యమైన సమస్యలను నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ నెంబర్ రాచూరి మురళి మంగళవారం నాడు గుంటకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా ని మరియు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎన్ మనోజ్ ని కలిసి వారితో గతంలో కోవిడ్ 19 సమయం కన్నా ముందున నిలబడే ప్రతి ఒక్క రైలు నిలుపుదల ఇవ్వవలసినదిగా మరియు రైల్వే స్టేషన్ వద్ద నిర్మిస్తున్నటువంటి నూతన అండర్ సబ్ వే లో పాదాచారులకు ఫుట్ పాత్ నిర్మించలేదు అని, దానికి పరిష్కారం చూపవలెనని అలాగే రైల్వే కమ్యూనిటీ హాల్ నందు ప్రతి సంవత్సరము వందల సంఖ్యలో కళ్యాణాలు మరియు వివిధ ముఖ్యమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి అని రైల్వే కమ్యూనిటీ హాల్ యందు సరియైన వసతులు



డిఆర్ఎంకు వినతిపత్రం అందజేస్తున్న మురళి

లేవు కనుక మీరు రైల్వే కమ్యూనిటీ హాల్‌ని ఎయిర్ కండిషన్ చేసి సౌకర్యాలు కల్పించ వలసిందిగా కోరారు. నందలూరు మండలంలోని చాలామంది కార్తిక మాసంలోని అయ్యప్ప భక్తులు శబరిమలైకి పోతూ ఉంటారు వారికి స్పెషల్ ట్రైన్లు నందలూరులో నిలుపుదల చేయవల సినదిగా నందలూరులోని వందల ఎకరాల రైల్వే స్థలాన్ని రైల్వే అవసరాలకు ఉపయోగించుకోవలసినదిగా ఆయనను కోరడం జరిగిందని అన్నారు. మండలంలోని చిన్న పిల్లలు, యువతకు రైల్వే క్రీడా మైదానాన్ని నిర్మించి దానిని అభివృద్ధి చేయాలని అన్నారు. దీనికి స్పందించినటువంటి అధికారులు ట్రైన్లు స్టాపింగ్ యొక్క సమస్యలను అప్రోలింగ్ పరిశీలనలో ఉన్నవని అలాగే అండర్ గ్రౌండ్ సబ్ వే ఫుట్పాత్ కొరకు వెంటనే తగు చర్యలు చేపడతామనిశబరిమలస్పెషల్ ట్రైన్స్ నందలూరులో స్టాపింగ్ ఇస్తామని మరియు రైల్వే కమ్యూనిటీ హాల్‌ని ప్రైవేటీకరణ టెండర్ల రూపంలో నిర్వహించి ఆధునీకరణ ఖచ్చితంగా చేస్తామని తెలియజేయడం జరిగినది చిన్నపిల్లలు యువకులక కొరకు క్రీడా మైదానాల గురించి అధికారుల మీటింగ్ సమావేశాలలో చర్చించి ప్రాధాన్యత ఇస్తామని తెలియజేయడం జరిగినది అని అన్నారు..

# 15న విజయవాడలో ధర్నాను జయప్రదం చేయండి

**చిట్వేలి, మేజర్ న్యూస్ :** రెవెన్యూ శాఖలో గ్రామ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో రైతులకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పనిచేస్తున్న వీఆర్ఏ లకు పేస్కేల్ జీతాలు చెల్లించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్ వీఆర్ఏ సంఘం జిల్లా అధ్యక్షులు, కొరముట్ల సుధాకర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, జిల్లా నాయకులు, పంది కాళ్ల మణి, రాష్ట్ర ప్రభుత్వాన్ని మంగళవారం, డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (గ్రామ సేవకుల సంఘం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ అలంకార్ సెంటర్‌లో గల ధర్నా చౌక్ నందు రిలే నిరాహార



దీక్షలను రెండు రోజుల నుంచి చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.గత 8 ఏళ్ళుగా జీతాలు పెరగక పోవడంతో వీఆర్ఎల కుటుంబాలు అర్ధాకలితో కాలం కడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయే గాని వీఆర్ఎల జీవితాలలో మార్పులు రావడంలేదని, గత ఎన్నికలకు ముందు నారా చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వీఆర్ఏ ల జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారు. గద్దెనెక్కి 15 నెలలు గడుస్తున్న నేటికీ జీతాలు పెంచలేదని వారు విమర్శించారు. నిబంధనలకువిరుద్ధంగా మోపిన నైట్ డ్యూటీలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులలో వీఆర్ఓ, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్, నైట్‌వాచ్‌మెన్‌పోస్టులను భర్తీ చేయాలనే డిమాండ్ చేశారు. నామినీలను వీఆర్ఎలుగా గుర్తించకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారుఆందోళనవ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో, నరసింహులు, చంద్ర, చలపతి సుబ్బరాయుడు, ఆనందు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి అధికారుల నియామకాలు జరిగిదేప్పుడు..?

### – తాత్కాలిక అధికారులతో నత్తనడకన అభివృద్ధి పనులు




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** నగర పంచాయతీకి రెగ్యులర్ హౌసింగ్ ఏఈ మరియు ఇంజనీర్లు లేకపోవడంతో అభివృద్ధి పనులు నత్తనడక సాగుతున్నాయి. డిప్యుటేషన్ ఇంచార్జిగా ఉన్న అధికారులు తూతూమంత్రంగా విధులు నిర్వహిస్తున్నట్లు పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.విధులకు ఎప్పుడొస్తారో,ఎప్పుడు వెళ్తారో తెలియక చాలామంది ప్రజలు సతమతమవుతున్నారు.నగర పంచాయతీ పరిధిలో ఐదేళ్ల విధులు నిర్వహించిన వారిని డిప్యుటేషన్ మీద కాకుండా రెగ్యులర్ ఉద్యోగులని నియమించాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.ఈ విషయమై నగర పంచాయతీ కమిషనరుని వివరణ కోరగా రెగ్యులర్ ఉద్యోగు లను ఏర్పాటుచేసేందుకుఉన్నతాధికారులతో చర్చించడం జరిగిందన్నారు.అలాగే నగర పంచా యతీ అభివృద్ధి,డ్రైనేజీలు నిర్మాణం కోసం 80 లక్షలు మంజూరుకు ప్రతిపాదనలు పంపిం చా మన్నారు. నిధులుమంజూరవగానేడ్రైనేజీలుపనులు చేపడుతామని కమిషనర్ జీవీ పల్లవి తెలి పారు.నిధులు మంజూరయ్యేలోపు నగర పంచా యతీ అర్బన్ నందు ఐదు సచివాలయాలకు ఇంజ నీర్లు నిర్మించేందుకు కృషి చేస్తామని,ఇంజనీర్లు అవసరం ఉందని ఇంజనీర్లు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎక్కడెక్కడ డ్రైనేజీలు అవసరమో గుర్తించి రూ.80 లక్షల నిధులతో నిర్మిస్తామని ఆమె వెల్లడించారు.



# ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్సిపి పోరాటం

### – 3వ వార్డు వైసీపీ ఇంచార్జి నూరుల్లా స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని మదనపల్లి పట్టణం మూడో వార్డు ఇన్చార్జి నూరుల్లా స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ సోమవారం వైసీపీ అధినేత వై.ఎ‌స్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కల్తీ మద్యం తయారీపై మదనపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగిందన్నారు.ఈ నిరసనకు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ షమీం అస్లాం, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి తదితరులు హాజరయ్యారన్నారు. అదేవిధంగామూడో వార్డు నుండి ఈ నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరు కావడం జరిగిందన్నారు.వైసిపి నిర్వహించే ప్రతి కార్యక్రమానికి మూడో వార్డు నాయకులు,కార్యకర్తలు హాజరై జయప్రదం చేయడం జరుగుతోందన్నారు.కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో ఏడాదిన్నర కాలంలోనే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## నేడే పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు రేపు అనగా బుధవారం ఉదయం 9 గంటలకు పీలేరు పట్టణం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పలు శాఖల సంబంధితఅధికారులు, కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరగనున్నట్లు పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ మ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నట్లు ఆయన తెలియజేశారు.ప్రభుత్వంప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలపై ఈ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి కూటమినాయకులు కార్యకర్తలు క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లుఏజెంట్లుగ్రామకమిటీ అధ్యక్షులు అన్ని విభాగాల అనుబంధ సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే తన లక్ష్యం

### – డీఎస్సీ విజేత తిరుపాల్ స్పష్టం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** విద్యార్థులకు నాణ్యమైన,క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే తన లక్ష్యమని మెగా డీఎస్సీ–2025లో ఉద్యోగం సాధించిన బి.కొత్తకోట నగర పంచాయతీపారిశుద్ధ కార్మికుడు సిఐటియు సభ్యుడుబి.గోపాల్‌కుమారుడు బి.తిరుపాల్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ బాధ్యతలుచేపట్టిన బి.తిరపాలు మంగళవా రం మాట్లాడుతూ తన తండ్రి ఒక పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తూ తనతోపాటు తన చెల్లెలును ఎంతో కష్టపడి చదివిం చారన్నారు.నన్ను టీచరుగా మా అక్కను లాయరుగా తీర్చిదిద్దడంలో మా తల్లిదండ్రుల కృషి ఎంతో ఉందని,ఇందుకు వారు అహర్నిశలు కష్టపడ్డారని కొనియాడారు.వారి కష్టం ఫలితం,తన పట్టుదల మెగా డీఎస్సీలో విజేతగా నిలిపిందన్నారు.డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ సబ్జెక్టు నందు 70 మార్కులు సాధించి జిల్లాలో 94వ ర్యాంకు సాధించడం జరిగిందన్నారు.తాను తొలుత కుప్పంలో విధులు నిర్వహిం చడం సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే నిరుపేద విద్యార్థులను ఇంజనీర్లు ఇంజనీర్లు డాక్టర్లు,డాక్టర్లు, లాయర్లు చార్టెడ్ అకౌంట్లుగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని స్పష్టం చేశారు.

సూర్య
www.suryaa.com

బుధవారం
15 అక్టోబర్ 2025

# న్యాయవాది పెట్టిన కేసును రద్దు చేయాలని హైకోర్టుకెక్కిన రిటైర్డ్ డి.ఎస్పి

- 12 సం.లుగా రాయచోటిలో న్యాయవాదిని పెట్టుకునే అవకాశం లేకుండా చేశారు
- కేసు రికార్డులు పంపాలని రాయచోటి ఏడియం కోర్టును ఆదేశించిన హైకోర్టు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:**
రాయచోటి బార్ అసోసియేషన్‌కు చెందిన ఒక న్యాయవాది తనపై పెట్టిన తప్పుడు కేసును రద్దు చేయాలంటూ పులివెందుల డిఎస్పిగా పనిచేసి రిటైర్డ్ డి.ఎస్.పి జయచంద్రుడు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా రాయచోటి కోర్టులో ఉన్న కేసు రికార్డులను పంపించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మాలే శ్రీనివాసులు, పఠాన్ మౌలాలి కారును రాయచోటి అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఉండిన శ్రీరాములు అక్రమంగా 2012లో నిర్బంధించారు. వారి బంధువుల పిటిషన్ మేరకు న్యాయవాది పగడాల శ్రీనివాసులను రాయచోటి అడిషనల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు కమిషనర్‌గా నియమించి రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేయమని 2012 ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు కమీషనర్‌గా నియమితులైన న్యాయవాది పగడాల శ్రీనివాసులు మరో ఇద్దరితో కలిసి కోర్టు కమిషనర్ లాగా వ్యవహరించ కుండా రాయచోటి అర్బన్ పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి అర్బన్ పోలీసులపై గొడవ చేసి పోలీస్ స్టేషన్ రికార్డ్ గదికి తాళాలు వేశారని,ఈగొడవపై రాయిచోటి అర్బన్ పోలీసులు పగడాల శ్రీని వాసులు తోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. సదరు కేసులో డీఎస్పీ హోదాలో తాను విచారణ అధికారిగా ఉన్నానని రిటైర్ డిఎస్‌పి జయ చంద్రుడు హైకోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో పేర్కొన్నారు. తరువాత పగడాల శ్రీనివాసులు రాయచోటి అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీరాములు పైన మరో నలుగురు పోలీసుల పైన ఒక ప్రైవేటు కేసును దాఖలు చేశారని హైకోర్టుకు వివరించారు. ప్రైవేటు కేసు దాఖలు చేసిన నాటికి తన పేరు ప్రైవేటు కేసులో లేకపోయినప్పటికీ రికార్డులను తారుమారు చేసి సదరు కేసులో తనను అక్రమంగా ఎ6గా పగడాల శ్రీనివాసులు చేర్చడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు కేసులో తమ వాదనను కోర్టుకు వినిపించు కోవడానికి రాయచోటి బార్ సోసియేషన్‌నుండి గాని ఇతర బార్ అసోసియేషన్ ల నుండి గాని న్యాయవాదులను మా తరపున వాదించకుండా శ్రీనివాసులు అడ్డుపడ్డాడని రిటైర్డ్ డి.ఎస్.పి హైకోర్టుకు తెలిపిన పిటిషన్ లో పేర్కొన్నారు. రాయచోటి అర్బన్ పోలీసుల పైన తనపైనపెట్టిన కేసు వివరాలు తెలుసు కోవ డానికి గత 12 సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నామని ఇతర ప్రాంతాల న్యాయవాదులను తాము నియమించుకున్నట్లయితే వారిని కోర్టులోనికి రానివ్వకుండాఅడుగుపెట్టనివ్వకుండా శ్రీని వాసులు గత 12 సంవత్సరాలుగా అడ్డుపడు తున్నాడని ఆయనహైకోర్టుకు తెలిపారు. రాయచోటి అర్బన్ పోలీసులు పగడాల శ్రీనివాసులు మరో ఇద్దరిపై పెట్టిన కేసు నుండి తప్పించు కోడానికే విచారణ అధికారిగా ఉన్న తనను ప్రైవేటు కేసులో ఆరో ముద్దాయిగా చేర్చాలని, దీనిని రద్దు చేయా లని గత నెలలోరిటైర్డ్ డిఎస్పి జయచంద్రుడు హైకోర్టులో పిటీషన్ వేశారు. రిటైర్డ్ డి.ఎస్.పి పిటిషన్ను పరిశీలించినఅనంతరంరాయచోటి కోర్టులో పెండింగ్‌లోఉన్నసీ.సీరికార్డులన్నీహైకోర్టుకు సమర్పించాలని రాయచోటి ఏడింకోర్టును ఆదేశించారు.

# సేవకు ప్రతిఫలం సన్మానం

### బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు కృష్ణయ్యను సన్మానించిన గ్రామస్తులు



**సంబేపల్లిమేజర్‌న్యూస్ :** విద్యార్థుల పట్ల అంకితభావంతో అత్యుత్తమ విద్యను అందించిన ఉపాధ్యాయుడు కృష్ణయ్య సేవలకు ప్రతిఫలంగా గ్రామస్తులు సన్మానించడం సంతోషమని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. సంబేపల్లి మండలం రెడ్డిమల్లువారిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా కృష్ణయ్య ఎనిమిది సంవత్సరాలు పనిచేశారు కృష్ణయ్యబదిలీపైవెళ్తున్నసందర్భంగా మం గళ వారం మధ్యాహ్నంగ్రామస్తులుసన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ కృష్ణయ్య అంకితభావంతో పనిచేసే ఒక అత్యుత్తమ ఉపాధ్యాయుడని అన్నారు. బోధనలోను, ప్రభుత్వ కార్యక్రమాల అమలులోను ఆయన ఎంతో ఓపికతోపని చేశాడని అన్నారు. కృష్ణయ్య సేవలను గుర్తించి గ్రామస్తులు ఇంత పెద్ద ఎత్తున వచ్చి సన్మానించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఉపాధ్యాయులుఅంకితభావముతో పనిచేసినప్పుడు గ్రామస్తుల మనసులు చూరగొంటారనడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. ఎనిమిది సంవత్సరాలు ఈ పాఠశాలలో పనిచేసిన కృష్ణయ్య బదిలీపై చిన్నమండెం మండలం కావలివాండ్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయ్యారన్నారు.విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేయడంలోనూ,పాఠశాలమౌలికవసతుల అభివృద్ధిలోనూ కృష్ణయ్య కీలకపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి,ఉపాధ్యాయులు బాలాజీ, నాగరాజ, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వృత్తి పట్ల అంకితభావం,నిబద్ధతతో పనిచేయండి

### – నూతన ఉపాధ్యాయులకు ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయాలని మెగా డీఎస్సీ–2025లో ఎంపికై బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి సూచించారు.మంగళవారం పట్టణంలోని జ్యోతి థియేటర్ ఎదురుగా ఉన్న ఉర్దూ పాఠశాలలో నూతన ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన విష్ణువర్ధన్,షాహీనా,స్వాతిలకు ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షాజహాన్,సిఆర్పి రెడ్డిశేఖర్ రెడ్డిలతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైం దన్నారు.విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా కష్టమన్నారు.ఆలాంటిది డీఎస్సీలో విజయం సాధించడం గొప్ప విషయమన్నారు.మొత్తం 20 మంది ఉపాధ్యాయులు పట్టణంలోని మునిసిపల్ పాఠశాలల్లో కొత్తగా విధులలో చేరాన్నారు. అనంతరం నూతన ఉపాధ్యాయులు మాట్లాడుతూ కష్టపడిచదివిడీఎస్సీలో విజయం సాధించి, ఉపాధ్యాయ వృత్తిలో చేరడం ఆనందంగా ఉందన్నారు. నిబద్ధతతో పనిచేసి విద్యార్థుల క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని వారు స్పష్టం చేశారు. డీఎస్సీ పరీక్షలను త్వరగా నిర్వహించి,సత్వరమే పోస్టింగ్ ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# అన్నమాచార్య విశ్వవిద్యాలయ ఈసిఈ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం



**రాజంపేట,మేజర్ న్యూస్ :** పంజాబ్ రాష్ట్రంలోని మోహాలిలో ఉన్న చండీగఢ్ ఇంజినీరింగ్ కాలేజ్ – సిజిసి లాండ్రన్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "6వ అంతర్జాతీయ సదస్సు ఆన్ ఇన్నోవేషన్ ఇన్ కమ్యూనికేషన్, కంప్యూటింగ్ అండ్ సైన్సెస్" సెప్టెంబర్ 25 నుండి 26, 2025 వరకు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడింది.ఈ సదస్సులో అన్నమాచార్య విశ్వవిద్యాలయం, రాజంపేట ఈసిఈ విభాగానికి చెందిన విద్యార్థులు తలారి గురువర్ధన్, గణేష్ కొట్టే, అనిత పొలుబోయిన, భవిత కలకడ "ఎఫిషెంట్ అండ్ లైట్‌వెయిట్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ కాన్ఫిడెన్షియల్ మెడికల్ ఇమేజ్ డయాగ్నోసిస్ యూజింగ్ ఎడ్జ్ ఏఐ" అనే పరిశోధన పత్రాన్ని సమర్పించారు.ఈ పత్రానికి ఉత్తమ పత్రం అవార్డు (బెస్ట్ పేపర్ అవార్డు) లభించడం విశ్వవిద్యాలయానికిగర్వకారణంగానిలిచింది. ఈ పరిశోధనకు డా.జి.తిరుమలయ్యమార్గదర్శకత్వం వహించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి , ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ మరియు విభాగాధిపతి డా. జె. చిన్నబాబు విద్యార్థులను అభినందించారు.

# శ్రీకాంత్ రెడ్డికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం అయ్యల రాజు పల్లి గ్రామానికి చెందిన వంకన శ్రీకాంత్ రెడ్డికి 3 లక్షల 88 వేల 101 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి లు వారి స్వగ్రామం వెళ్లి చెక్కును అందజేశారు. అనంతరంఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల అశ్రయంగా ప్రభుత్వం నిలవడం కూటమి పాలన యొక్క ముఖ్య ఉద్దేశ్యం.ముఖ్యమంత్రి నేతృత్వంలోసీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎన్నో కుటుంబాలు సాంత్వన పొందుతున్నాయి. సహాయం అవసరమైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వంచేయూతఅందించే దిశగా కృషి చేస్తోందని అన్నారు.ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు ఆర్థికంగా తోడ్పడుతోంది. ఈ సహాయం వల్ల బాధితులు తిరిగి నిలబడే నమ్మకాన్ని పొందుతున్నారని ఆమె అన్నారు.కార్యక్రమంలోకూటమినేతలుకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### తమలపాకులతో ఆంజనేయ స్వామివారికి అర్చన



**చిట్వేలి, మేజర్‌న్యూస్** : చిట్వేలి మండల పరిధిలోని చిట్వేలి నుండి రాపూర్ వెళ్లే ప్రధాన రహదారి రాజు కుంట క్రాస్ రోడ్ వద్ద వెలసిన భక్త ఆంజనేయ స్వామి, ఆలయంలో మంగళవారం, ఆలయ ధర్మకర్త ఆధ్వ ర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం తమలపాకుల అర్చన పూల అలంకరణనిర్వహించారు.ఆ దారి పొడవున వెళ్లే ప్రయాణికులు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** లైన్స్ క్లబ్ ఆఫ్ పీలేరు ప్లాటినం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని లయన్స్ క్లబ్ ఆఫ్ పీలేరు ప్లాటినం అధ్యక్షులు గ్యారంపల్లి రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు అమర హాస్పిటల్, డాక్టర్ అగర్వాల్స్ కంటి హాస్పిటల్ ల సమన్వయంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లయన్స్ క్లబ్ ఆఫ్ పీలేరు ప్లాటినం అధ్యక్షులు గ్యారంపల్లి రమేష్ కుమార్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూసొంతలాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడుపడవోయ్ అన్న మన పెద్దల మాటను తూచా తప్పకుండా పాటించడానికి తన వంతు ఎల్లవేళల ముందు ఉంటానని అన్నారు. అందులో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పీలేరు ప్లాటినం అధ్యక్షులుగా సేవలు అందించడానికి ప్రతి ఒక్కరూ తనకు సహకరించారని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే పలు సేవా కార్యక్రమాలు, విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందజేశామని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించడానికి తమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం తమకు మరింత ఉత్సాహాన్ని కలిగించిందనిఅభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరింత ఎక్కువగా ప్రజాసేవలలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పీలేరు ప్లాటినం బాధ్యులు సంజీవరెడ్డి, బలసా వేణుగోపాల్, సురేష్, ఆమూరి శివ ఫణేష్, వి.కె.బాలాజి ప్రసాద్, ఎస్.ప్రకాష్, శ్రీహరి రెడ్డి, అమర హాస్పిటల్ డాక్టర్లు పి.లోకేష్, విజయ్, క్యాంప్ సమన్వయ కర్తలు హేమకుమార్, భాస్కర్ రెడ్డి, డా. అగర్వాల్స్ కంటి హాస్పిటల్ మేనేజర్ దొరై, డా.ఆరీఫ్, డా.సాయి, డెంటిస్ట్ డాక్టర్.సుచిత్ర, సిబ్బంది పాల్గొన్నారు.



# రైల్వే కోడూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తొలి పర్యటన



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో కలిసి రైల్వే కోడూరు నియోజకవర్గంలో పలు ఆకస్మిక తనిఖీలు, పలు అభివృద్ధి కార్యక్రమాల సమీక్షలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్.అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఐఏఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తొలిసారిగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ప్రభుత్వ విప్ రైల్వే కోడూరునియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,టిడిపి పార్టీ ఇంచార్జ్ మరియు కడప డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడుముక్కాసాయి వికాస్ రెడ్డి పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా కలెక్టర్ పలు ప్రాంతాలను సందర్శించి, ప్రజల సమస్యలు, ప్రభుత్వ సేవల అమలును సమీక్షించారు. కలెక్టర్ పర్యటన వివరాలు.. ఓబులవారిపల్లి మండలం కస్తూరిబా స్కూలు తనిఖీ కలెక్టర్ స్కూలు హాస్టల్, భోజన వసతులు, విద్యా విధానాలను సమీక్షించారు. విద్యార్థులతో మాట్లాడి అవసరాలను తెలుసుకున్నారు. తక్షణమే వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.బి. కమ్మపల్లి గ్రామం రైతులతో భేటీ వ్యవసాయ భూము లను పరిశీలించిన కలెక్టర్ మామిడి, బొప్పాయి, నన్నారే పంట రైతులతో మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలు సూచించారు. వ్యవసాయ విభాగం ద్వారా తగిన సహాయం అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ : ఆసుపత్రి లోని సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్ , పడక వసతులు పెంపు, అదనపు స్టాఫ్ నియామకంపై



చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హాస్పిటల్‌కు అవసరమైన ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రణాళిక రూపొందిస్తున్నట్టు తెలిపారు. పేషెంట్లకు సమయానికిచికిత్స అందించేందుకు వైద్య సిబ్బంది కృషిచేయాలనిసూచించారు. కోడూరు–చిట్వేల్ డబుల్ రోడ్డు పనులు సమీక్ష : రోడ్డు పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, పనులు వేగంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారులు, ప్రజలు, ఎన్డీఏ నాయుకులు పాల్గొన్నారు.







# గ్రామపంచాయతీలే దేశ అభివృద్ధిలో పట్టుకొమ్మలు

- కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి వెల్లడి
- సర్పంచులకు ముగిసిన శిక్షణా తరగతులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పంచాయతీల అభివృద్ధితోనే గాంధీజీ కలలు కన్నా గ్రామస్వరాజ్యం సాకారమవుతుందని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందుఎంపిడిఓతాజ్‌మస్రూర్‌అధ్యక్షతన సర్పంచులు,పంచాయతీ కార్యదర్శుల శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా జాతిపిత మహాత్మాగాంధీ,భారతరాజ్యాంగనిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ పంచాయతీలే దేశ అభివృద్ధికి పట్టుకొమ్మలన్నారు.పంచాయతీలు బాగుంటే దేశం ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తుంద న్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనలో సర్పంచులదే క్రియాశీలక పాత్ర అనిపేర్కొన్నారు.సర్పంచులు శిక్షణకార్యక్రమం చాలా చక్కగా జరిగిం దని,ఇది పాలనకుఎంతో దోహదపడుతుందన్నారు.అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ సర్పంచులు,పంచాయతీకార్యదర్శులు సమన్వ యంతో పనిచేసి పంచాయతీల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పన,పారిశుధ్యంపైదృష్టిసారించాలన్నారు.ఆర్థికసంఘం నిధులు,పంచాయతీ రాజ్ నిధులు సద్వినియోగం చేసుకుని పంచాయతీల అభివృద్ధికి బాటలు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పవన్ కుమార్ ,మణి కుమార్ వివిధ పంచాయతీల సర్పంచులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

# రెండవ విడత తల్లికి వందనం మొండి చేయి..



**నందలూరు మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో ఒకరి అయిన తల్లికి వందనం ముఖ్యమైనది. కుటుంబం లో ఎంత మంది పిల్లలు చదుతున్న వారి అందరికీ ఒక్కొకరికి తల్లికి వందనం పథకం ఇవ్వడం జరుగుతుందని ఎన్నికల సమయంలో చెప్పిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చింది. మేము గత 30 సంవత్సరాల నుండి తెలుగుదేశంపార్టీ కి విధేయులుగా పని చేస్తున్నామని , మాకు మాకు మాత్రం న్యాయం జరగలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాకు ముగ్గురు పిల్లలు ప్రభట్వ పాఠశాల లో చాడుతున్న ఒకరికి కూడా తల్లికి వందనం రాకపోవడం వాపోయాడు. తనకు సొంత ఇల్లు కూడా లేదని, బాడుగ ఇంట్లో ఉంటున్నారు, మాకు కరెంట్ బిల్లు 300 యూనిట్లు వాడమని అందువల్ల మీకు తల్లికి వందనం రాదని సచివాలయం ఉద్యోగులు చెప్పడం ఏమిటో అర్థం కాలేదు. దీనిపై విజయవాడ సి ఎం కార్యాలయం నందు కూడా ఫిర్యాదు చేసిన ఫలితం లేదు అని అన్నారు. గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన మళ్ళీ కరెంట్ బిల్లు అని రావడం జరిగింది. సచివాలయం ఉద్యోగులు ఏవిధంగా పని చేస్తున్నారో దీనిని బట్టి చేస్తే తెలుస్తుంది. తమకు ఇల్లు లేదని తెలిసిన కరెంట్ ఎలా మాకు సంబంధముంటుందని అంటున్నారు. ఫిర్యాదు ను పరిశీలించి న్యాయం చేయవలసిన అధికారులు నిమ్మకునిరేత్తినట్లు

- అర్హులమని లబో దిబో మంటున్న పట్టని అధికారులు
- సొంత ఇల్లు లేకున్నా కరెంట్ బిల్లు అని తల్లికి వందనం కట్
- సిఎంకు అర్జీ ఇచ్చిన ఫలితం లేదని ఆవేదన
- అర్హులకు న్యాయం చేయడంలో అధికారులు విఫలం
- సచివాలయ సిబ్బంది తప్పుడు నివేదికతో ఇబ్బందులు

ఉండడం ఏమిటి అని వారు అంటున్నారు. ఇకనైనా అధికారులు సమస్యపై స్పందించి సరైన విధంగా అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని బాదితులు కోరుకుంటున్నారు.వారికి తల్లిదండ్రులు కూడా మరణించడం జరిగిందని వారిని నాన్న అమ్మ సంరక్షణలో ఉన్నారని అన్నారు.

# ఆర్థిక సహాయాన్ని అందించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండలంలోని మంగళవారంసాయంత్రం అయ్యవారిపల్లి గ్రామం తాడివాండ్లపల్లి అరుంధతి వాడ నందు డయాలసిస్ తో బాధపడుతున్న మద్దూరి హరి ని పరామర్శించి వారికుటుంబసభ్యులకుధైర్యాన్ని నింపి వారికి ఆర్థిక సాయాన్ని వైయస్ఆర్సీపీ రాష్ట్రఅధికారప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ చంద్ర, కొండూరు సుదర్శన్ రాజు, శివకుమార్ రాజు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్‌కు శుభాకాంక్షలు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** శ్రీశైలం బోర్డు ట్రస్ట్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న పోతుగుంట రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి సీనియర్ నాయకులు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఇంచార్జ్ శ్రీశైలం ట్రస్ట్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పోతుగుంట రమేష్ నాయుడుకు రైల్వే కోడూరు మండలం బిజెపి నాయకులు ఆనందంతో శుభాకాంక్షలు తెలిపారు.జనతా పార్టీలో కష్టపడే కార్యకర్తకు ఏనాటికైనా భవిష్యత్తు ఉంటుంది అని దానికి నిదర్శనం పోతుంగుంట రమేష్ నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వాకచర్ల సుబ్బారావు, ఓబిసి నాయకులు కుంభకోణం సాయి ఆచారి శుభాకాంక్షలు తెలిపారు.



# క్రమశిక్షణ,పట్టుదలతో విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలి

## – మిట్స్ యూనివర్శిటీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన




**కురబలకోట,మేజర్‌న్యూస్** : మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు సివిల్ ఇంజినీరింగ్ విభాగం వారు మంగళవారం అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ వారి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డీన్,స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ దీపాంకర్ రాయ్ మాట్లాడుతూ దేశభవిష్యత్తు యువత చేతిలోనే ఉందని,ప్రతి ఒక్కరు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆయన అన్నారు.విద్యార్థులకు ముఖ్యంగా క్రమశిక్షణ అవసరమని,దానికి కృషి పట్టు దళ మరియు సమయపాలన అవసరమని,ఇవి ఉంటె ఏరంగంలోనైనా ఎలాంటి లక్ష్యాన్నయిన చేరుకోవచ్చునన్నారు.తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల శిక్షణ,అకాడెమిక్ పురోగతి,పరిశ్రమ ఆధారిత ప్రాజెక్టులు మరియు భవిష్యత్తు అవకాశాలపై వివరించారు.తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలను పంచుకుంటూ యూని వర్సిటీ అందిస్తున్న సదుపాయాలు,బోధన నాణ్యత మరియు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అధ్యాపకులు విద్యార్థుల ప్రగతిపై నివేదికలు అందజేసి, తల్లిదండ్రులతో చర్చలు జరిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు,ప్రవర్తన,ఇంటర్న్‌షిప్‌లు ప్లేస్ మెంట్ అవకాశాలపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎన్.విజయ్ కుమార్,నటేశన్,కోఆర్డినేటర్ ఆర్.బి.వినోద్ కుమార్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలి

ప్రిన్సిపాల్ అజంతుల్లా




**వీరబల్లి మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరుకృషి చేయాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అజంతుల్లా అన్నారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా ఏడవ రోజు దత్తత గ్రామమైన పెద్దమాదిగపల్లి నందు యాబై మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని ఎంపీపీ స్కూల్ నందు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని అందులో భాగంగా గ్లాసులు పేపర్లు అన్నింటిని ఏరి వేయడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ రఘురామయ్య, భాస్కర్ పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్, పర్యావరణంపై అవగాహన కల్పించారు. ముగింపు కార్యక్రమం సందర్బంగా ఏర్పాటు చేసుకుని ఏడు రోజుల కార్యక్రమంలో వాలంటీర్లు అందరూ చక్కగా పనిచేశారని తెలిపారు. సేవ చేయాలనేటటువంటి తత్వాన్ని ఏర్పరచు కోవచ్చని నాయకత్వ లక్షణాలు అలవాటవుతాయని తెలియజేశారు. అనంతరం ఏడు రోజుల్లో చక్కగా పనిచేసిన వాలంటీర్లకు అభినందనలు తెలియజేసి వాలంటీర్లు అందరికీ కూడా ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్లను అంద జేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్యాంసుందర్ రెడ్డి,రాధాకృష్ణ,రమేష్ రాజు , తదితరులు పాల్గొనడం జరిగింది.

# నవంబరు 23న భగవద్గీత పోటీలు

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో గీతా జయంతిని పురస్కరించుకొని నవంబరు 23వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు రాజంపేట పట్టణం లోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ డాక్టర్ టి. గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకట రమణ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6నుండి 9వ తరగతి వరకు విద్యార్థినీవిద్యార్థులకుఒక విభాగంగా భగవద్గీత 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగంపైపోటీలుఉంటాయన్నారు. 10వతరగతి నుండి ఇంటర్మీడియట్ వరకుగల విద్యార్థినీ విద్యార్థులకు భగవద్గీత 16వ అధ్యాయం దైవాసురసంపద్విభాగయోగంపైపోటీలుఉంటాయన్నారు. అలాగే 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వరకు ఉన్న వారికి నిత్యజీవితంలో భగవద్గీత – భావ విశ్లేషణ అనే అంశంపై పోటీలు ఉంటాయన్నారు. ప్రతి విభాగం నుండి ప్రథమ 1116, ద్వితీయ 816, తృతీయ 516 రూపాయలు బహుమతులుగా ఉంటాయన్నారు. కావున విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలయాజమాన్యాలుప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులను ఈ పోటీలలో పాల్గొనేలా చూసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఇతర వివరాలకు డాక్టర్.టి. గోపి బాబును కింది నంబర్ లో సంప్రదించాలన్నారు 9110779066.

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**పీలేరు మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలోమంగళవారం చిత్తూర్ రోడ్డు నందు అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఐసిడిఎస్ఆధ్వర్యంలోసూపర్వైజర్‌స్వరూపఅధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బాలికలకు ఎస్సే రైటింగ్ స్పీచ్ తదితర వాటిపై పిల్లలకు పోటీ పరీక్షలునిర్వహించడం జరిగినది ఈ సమా వేశాన్ని ఉద్దేశించి స్వరూప ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ ఆడపిల్లలకి చైల్డ్ హెల్ప్ లైన్ గురించి మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై పౌష్టికాహారం పై గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి క్షుణ్ణంగా వివరించి పిల్లలకి అర్థమయ్యే విధంగా తెలియజేశారుఈసమావేశంలోసూపర్వైజర్లుస్వర్ణఅక్కయ్యమ్మ అంగన్వాడి కార్యకర్తలు ధనలక్ష్మి భూదేవి గురుకుల పాఠశాల బాలికలు అందరూ పాల్గొన్నారు.



# పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి నమస్తే కార్యక్రమం

– జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.వి.సుబ్రహ్మణ్యం బాబు వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాం అంటే భారత ప్రభుత్వం యొక్క నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ (నమస్తే) పథకమని అర్థం,ఇది పారిశుద్ధ్య కార్మికుల భద్రత మరియు గౌరవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ జి.వి.పల్లవి మరియు నమస్తే అన్నమయ్య జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.వి.సుబ్రహ్మణ్యం బాబు మరియు పుత్తూరు నమస్తే కార్యక్రమం కో-ఆర్డినేటర్ ఎ.కవితరాణి చేతుల మీదుగా జరిగింది. నమస్తే ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ జి. వి.పల్లవి పట్టణ శానిటరీ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది నవజీవన ఆర్గనైజేషన్ అన్నమయ్య జిల్లా నమస్తే ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.వి.సుబ్ర హ్మణ్యం బాబు ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో ఉన్న స్క్రాప్ షాపుల యజమానులను వేస్ట్ ఫెలో రిక్వెక్కర్స్, హెయిర్ పికెల్స్ అందరిని మున్సిపల్ కార్యాలయంలో సమావేశ పరిచి నమస్తే పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.వి.ఎస్ బాబు మాట్లాడుతూ నమస్తే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పట్టణంలో వేస్ట్ పికర్స్ చెత్త కుప్పల్లో,రోడ్ల పక్కన మరియు ఇతర ప్రాంతాల్లో కొంతమంది జీవన ఉపాధి కోసం ప్లాస్టిక్ బాటిల్స్,ఇనుపు వస్తువులను మరియు ప్లాస్టిక్ వస్తువులను సేకరించి వాళ్ల జీవన ఉపాధి కోసం స్క్రాప్ షాపుల వద్దకు వెళ్లి అమ్మడం జరుగుతుంద న్నారు. అలాగే రాగ్ పికర్స్ వీరు వీధుల్లో రోడ్డు పక్కన ఇతర ప్రాంతాల్లో బట్టలు, గోనెలు వంటి వ్యర్థాలను సేకరించి స్క్రాప్ కొట్టులకి అమ్మి జీవనోపాధి కొనసాగిస్తుం టారు. వీరి కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇలా జీవనాన్నికొనసాగించిన కార్మికులను సురక్షితమైన, భద్రత కొరకు మరియు గౌరవప్రదంగా గుర్తించి మురికి కాలువల్లో చెత్తకుప్పల్లోపెద్ద డ్రైనేజీల్లో ఇలా ప్రమాదకరమైన పనులను తగ్గించి యాంత్రిక (మెకనైజ్డ్) పద్ధతులను ప్రోత్సహించడం వీరికి తగిన శిక్షణ అందించడం ద్వారా వారి పనిని సంస్థగతీక రించడం, వెనకబడి ఉన్న వర్గాల నుండి వచ్చిన చాలామంది పారిశుద్ధ్య కార్మికులకు మేలు చేయడం అనేది ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. ఈ పథకం సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ ద్వారా అమల చేయబడుతుందన్నారు. కావున శానిటరీ ఇన్స్పెక్టర్ స్క్రాప్ షాపు యజమానులకు తమ వద్దకు ఇలా రోడ్లపై చెత్త కుప్పల్లో మరియు ఇతర ప్రాంతాల్లో ఏరుకొని వచ్చినా వేస్ట్ పీకర్స్ రాగ్ పిక్చర్స్ కార్మికులు వచ్చిన వారి బయోడేటా సేకరించి వారి పేరు మరియు అడ్రస్ మున్సిపల్ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. స్క్రాప్ యజమానులు తప్పకుండా వారిని గుర్తించి ఆ కార్మికులకు సహాయపడాలన్నారు. తదనంతరం సర్వేయరుగా పనిచేస్తున్న మౌనికను శానిటరీ ఇన్స్పెక్టర్ రెడ్డి బాబు నాయక్ పరిచయంచేశారు. అలాగే పుత్తూరు కో-ఆర్డినేటర్ కవితా రాణి నమస్తే కార్యక్రమం వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో శ్రావ్య ఇన్ఫోటెక్ కంప్యూటర్స్ అధినేత మోహన,జమ్మలమడుగు వారిసిబ్బంది పుత్తూరుకోఆర్డినేటర్ (చైతన్య సర్వీస్ సొసైటీ) కవిత రాణి,మోహన జమ్మల మడుగు, ఏఈ లోకేష్ రెడ్డి,స్థానిక గుజిరే యజమానులు సిద్ధిక్,ఖలీల్‌మహబూబ్‌బాషా మునిసిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఋషి వాటిక వేదవ్యాస పాఠశాల ఘటనపై ఆరా

– జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య మంగళవారం ఋషి వాటిక వేదవ్యాస పాఠశాలను సందర్శించారు. ఇటీవల ఆ పాఠశాలలో విద్యార్థి శేషాద్రి రెడ్డి కంటి గాయానికి గురైన ఘటన నేపథ్యంలో డాక్టర్ లక్ష్మీ నరసయ్య జిల్లా కలెక్టర్ మరియు నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు వ్యక్తిగతంగా విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన ఆచార్యులు,ఉపాధ్యాయులు,సిబ్బంది మరియు విద్యార్థులతో మాట్లాడి సంఘటన జరిగిన తీరును తెలుసుకున్నారు. గాయపడిన విద్యార్థికి అందించిన ప్రథమ చికిత్స మరియు వైద్య సహాయంపై అందించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ లక్ష్మీ నరసయ్య పాఠశాలలో ఉన్న అత్యవసర వైద్య సదుపాయాలుభద్రతాచర్యలను సమీక్షించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవా లని పాఠశాల నిర్వహకులకు సూచనలు ఇచ్చారు. విచారణ అనంతరం,సంఘటనకు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన సమగ్ర విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్, అన్నమయ్య జిల్లా వారికి డాక్టర్ లక్ష్మీ నరసయ్య సమర్పించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. గాయపడిన విద్యార్థికి అవసరమైన వైద్య సహాయం,పర్యవేక్షణ మరియు శ్రద్ధ అందించేందుకు ఆరోగ్య శాఖ చర్యలు కొనసాగిస్తున్నట్లు డాక్టర్ లక్ష్మీ నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.శ్రీధర్,టిబి పర్యవేక్షకులు ప్రభాకర్,ఆరోగ్య సిబ్బంది విజయలక్ష్మి,రెడ్డెమ్మ ,ప్రమీల పాల్గొన్నారు.



# ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం సమావేశంలో పాల్గొన్న అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని తాసిల్దారు కార్యాలయం నందు కోడూరు మండలం ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సరళా దేవి మాట్లాడుతూ స్థూల కాయం నివారణ మరియు చక్కెర, నూనె వినియోగం తగ్గింపు బాల్య దశ సంరక్షణవిద్యతదితరపద్ధతులను అలవర్చుకోవాలనిశిశుచిన్నపిల్లలఆహారపు అలవాట్లు పద్ధతులను నేర్చుకోవాలని పురుషుల భాగస్వామ్యం మరియు సంరక్షణలోపురుషులభాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం గ్రామీణ శక్తికి మార్గం పోషణకు బలమైన పునాది తదితర సమన్వయ చర్యలు మరియు డిజబులిటీ కరణ ద్వారా సమగ్ర పోషణకు బలమైన అడుగు అని సంబంధిత సిబ్బందికి సూచించారు ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలనిఆరోగ్యవంతమైన మహిళలుగాఎదగాలనిఆమెఆకాంక్షించారుఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఏ సుబ్బలక్ష్మి, కె యశోద, అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.



# ఓట్ చోరీపై సంతకాల సేకరణ

**వీరబల్లి మేజర్‌న్యూస్ :** ఓటర్ల జాబితాలో అవతవకలను నిరసిస్తూ ఏఐసీసీ చేపట్టిన దేశ వ్యాప్త ఓట్ చోర్ గద్దీ చోడ్ ఉద్యమంలో భాగంగా వీరబల్లి మండలంలోని ఈడిగపల్లి, వీరబల్లి టౌన్లో సంతకాల సేకరణ జరిగింది. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెడ్డయ్య రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి, రాజంపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంపా జనార్దన్,నియోజకవర్గ ఎస్సి సెల్ నాయకుడు కాల్వపల్లి భాస్కర్ పాల్గొని సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాహుల్ గాంధీ ఇచ్చిన ఓట్ చోర్ గద్దీ చోడ్ నినాదాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన తెచ్చుకుంటే



రైతుల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తాటిగుట్ల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# స్టెమ్ ల్యాబుతో విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవచ్చు

**- కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా 8 లక్షలతో ల్యాబ్ ఏర్పాటు - పోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ వెల్లడి - హాజరైన పాఠశాల హెచ్.ఎం సుబ్బారెడ్డి,ఎంఈఒ -2 రాజగోపాల్**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో క్రై సంస్థ సహకారంలో జడ్.పి హైస్కూల్ నందు స్టెమ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని పోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ తెలిపారు.మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు క్రై సంస్థ సహకారంతో ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టెమ్ ల్యాబ్ ను ఆమె సందర్శించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, మదనపల్లి మండల విద్యాశాఖ అధికారి - 2 రాజ గోపాల్ లు హాజరయ్యారు.ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి ల్యాబ్లో ఏర్పాటు చేసిన 200కు పైగా ఎగ్జిబిట్స్ ను వారు పరిశీలించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో గ్రామీణ పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తుంటారని వారి కలలను సాకారం చేసుకోవడానికి స్టెమ్ ల్యాబ్ ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ ల్యాబ్‌లోసుమారు200కు పైగా ఎగ్జిబిట్స్ తోపాటు, చేసే ప్రయోగానికి సంబందించిన తయారీని ప్రదర్శించారు.కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా 8 లక్షల అంచన వ్యయంతో ల్యాబ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హెచ్.ఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ స్టెమ్ ల్యాబ్ పాఠశాలలో ఏర్పాటుచేయడంవిద్యార్థులకు వరమని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులలో దాగివున్న సృజనత్మకను వెలికి తీసి వారికి సైన్స్ ప్రయోగాల ప్రయోజనాలను,ఆసక్తిని పెంపొందిం చడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఎంఈఓ -2 రాజ గోపాల్ మట్లా డుతూ గ్రామీణ పేద విద్యార్థులు విద్యతోపాటు సైన్స్ పరిశోధనల్లో ఆసక్తిని పెంపొందించడానికి ఈ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందుకు సహకారం అందించిన క్రై సంస్థకు మరియు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన పోర్డ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.పోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థులుసైన్స్‌పరిజ్ఞానం,పరిశోధనలపట్ల అభి వృద్ధిని,ఆసక్తినిపెంపొందించిలక్ష్యాలను చేరుకోవడానికి క్రై సంస్థ సహకారంతో స్టెమ్ ల్యాబును ఏర్పాటు చేశామని తెలిపారు.ఇదివరకే ప్రభుత్వ బాలికల హైస్కూల్ నందు,బాపూజీ హైస్కూల్, పెద్దమండ్యం మండలం కలిచెర్ల, వెలిగల్లు హైస్కూల్స్ నందు ఈ లాబ్స్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. పేద,గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తు కలలు సాకారం చేసుకోవడానికి ఇవి దోహదం చేస్తాయన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో కూడ ఇలాంటి లాబ్స్ లేవని,వీటిని విద్యార్థులు ఉపయోగించుకుని రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోర్డ్ సంస్థ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# కస్తూరిబా, ఆదర్శ పాఠశాలలో డీఈవో ఆకస్మిక తనిఖీ



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కే.సుబ్రహ్మణ్యం పుల్లంపేట మండల ంలోని ఆదర్శ పాఠశాల మరియు కస్తూర్బా పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మండల విద్యాశాఖ అధికారులు జి. చక్రధర్ రాజు మరియు నాగ తిరుమల రావు పాల్గొన్నారు.ఆదర్శ పాఠశాలలో విద్యావిధులు పరిశీలన:డాక్టర్ సుబ్రహ్మణ్యం ఆదర్శ పాఠ శాలలో వివిధ తరగతుల విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను కలసి, విద్యాసంబంధిత సూచ నలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు గమనించి వారికి కెరియర్ మార్గ దర్శకాలు అందించారు. పాఠశాలలో అమలులో ఉన్న మధ్యాహ్న భోజన పథకం యొక్క నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ చేస్తూ, ఆహారం యొక్క మెరుగు పరచాలని స్పష్టం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలీలా శ్రీహరి అధ్యాపకులు పాల్గొన్నారు.కస్తూర్బా పాఠశాలలో సదుపాయాలు పర్యవేక్షణ:కస్తూర్బా పాఠశాలలో, వంటగది మరియు శుభ్రతా సదుపాయాలను దగ్గరగా పరిశీలించారు. సాయంత్రం సమయంలో విద్యార్థులకు అందించే స్నాక్స్ మెనూ చార్ట్ ప్రకారం సరిగ్గా ఇవ్వడం జరుగుతుందో లేదో తనిఖీ చేశారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడి, ఎలాంటి సమస్యలు ఉన్నాయో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించారు. ఈ చర్చలో ప్రస్తుతం పాఠశాలలో ఎలాంటి ప్రముఖ సమస్యలు లేవని తెలియజేయడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ కేసి రూత్ మేరీ గారు ఈ తనిఖీలో పాల్గొన్నారు.డిఇఒ డాక్టర్ సుబ్రహ్మణ్యం రెండు పాఠశాలల నిర్వహణపై తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, విద్యార్థుల శ్రేయస్సు మరియు విద్యా నాణ్యత కోసం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.



# క్యారమ్ విజేతలకు బహుమతులు ప్రదానం



**నందలూరు మేజర్‌న్యూస్:** యంగ్ మెన్స్ క్యారమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10 11 12వ తేదీలలో మూడు రోజుల పాటు జరిగిన సౌత్ ఇండియా స్థాయి క్యారమ్స్ పోటీల్లో, డబుల్స్ కేటగిరీలోతమిళనాడు జట్టు విజయం సాధించడం జరిగింది, వారికి 40 వేల రూపాయల నగదును కమిటీ వారు ఇవ్వడం జరిగింది..రన్నర్స్ గా మరో తమిళనాడు జట్టుకి 25 వేల రూపాయల నగదును ఇవ్వడం జరిగింది.సింగిల్స్ కేటగిరీలో మొదటి బహుమతి 25వేల రూపాయలను కేరళకు చెందిన నసీర్ కు ఇవ్వడం జరిగింది మరియు రన్నర్స్ గా గుంతకల్‌కు చెందిన పవన్‌కు 15 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.. అలాగే సెమీఫైనల్‌లో ఓడిపోయినక్రీడాకారులకుక్వార్టర్‌ఫైనల్లో ఓడపోయిన క్రీడాకారులకు కూడా నగదు బహుమతిని అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో యంగ్‌మెన్స్‌క్యారమ్స్అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు బియన్ శంకర్, కమిటీ సభ్యులు విశ్వనాథ్, గ్రీష్మంత్‌రెడ్డి,నాగభూషణం,సుధాకర్,హరి ప్రసాద్, నారాయణ, సామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు..



# నేడు సర్వసభ్య సమావేశానికి హాజరుకానున్న ఎమ్మెల్యే

**కలకడ, మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకములపై సమీక్ష సమావేశం నిర్వహించుటకు 15.10.2025 వ తేదిమధ్యాహ్నం 03.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశమందిరం కలకడ మండలమునకు విచ్చేయుచున్నారనీ అధికారులు తెలియజేశారు. కావున అందరు మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతి కార్యదర్శులు, విఆర్‌ఓలు, సచివాలయ సిబ్బంది మరియు ప్రజా పతినిదులు సదరు సమీక్ష సమావేశమునకు తప్పక హాజరు కావలనీ, సదరు సమీక్ష సనూ వేశమునకు అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబందించిన ప్రగతి నివేదికలు 03 ప్రతులను మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమర్పించ వలసినదిగా కోరారు. అందరు పంచాయతి కార్యదర్శులు మీ గ్రామ పంచాయతి సర్పంచ్ మరియు యం. పి.టి.సి., సభ్యుల వారికి సదరు సమీక్ష సమా వేశము గురించి తెలియజేసి వీలు కల్పించుకొని హాజరు కావలసినదిగా కోరారు. తదుపరిపైఆదేశములుపురస్కరించుకొని మండలమునందలిసంబందితఅందరుమండల స్థాయి అధికారులు,గ్రామపంచాయతికార్యదర్శులు, వి.ఆర్.ఓ.లు, సచివాలయ సిబ్బంది, ప్రజా పతి నిదులు, ప్రింట్ ఎలెక్ట్రానిక్‌మీడియావారు ప్రజలు హాజరు కావలసినదిగాకోరడమైనదిఎంపిడిఓ సూచించారు.



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు:మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం పేరిట కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగావిపిఆర్ గ్రామ పంచాయత కొండయ్యగారిపల్లి నందు గ్రామస్థులతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధినియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి,రాయలసీమ జోన్ బూత్ లెవెల్ కమిటీ అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు,వైస్సార్సీపీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు క్రిష్ణ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర,సర్పంచ్ సుబ్రహ్మణ్యం రాజు, హరికృష్ణ రెడ్డి, సుదర్శన్ రాజు,శివకుమార్ రాజు,అమర్, దేవా, కార్తీక్, శివరాం ఎంపీటీసీ లుజనార్దన్ రాజు,మహేష్ రెడ్డి, బండారు మల్లికార్జున, ప్రసాద్ రెడ్డి,ఆర్యవైశ్య సంగమ్ అధ్యక్షుడు గుణిశెట్టి రమేష్,సినియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,ఎక్స్ ఎంపీటీసీ ఆనందయ్యా యాదవ్,మరియు విపి ఆర్ కంద్రిక యువత మహిళాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వస్తువుల ఉత్పత్తి దారులకి గొప్పవరం

**ఎంఎస్ఎంఈ (జెడ్ఈడి)పైన అవగాహనా కార్యక్రమం**



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న చిన్న మధ్య తరగతి తయారీ కేంద్రాలు పెట్టుకున్న వారికి ఆర్థికంగా చేయూతనిస్తున్న ఎంఎస్ఎం ఈ (జెడ్ఈడి) సర్టిఫికెట్ ఉచితంగా అందిస్తున్నారు. దీని వలన వారు ఏర్పాటు చేసుకున్న ప్రాజెక్టు యూనిట్ ని ప్రభుత్వం గుర్తించబడుతుంది. ఏపీ ,ఎంఎస్ఎం ఈ ద్వారా నిర్దేశించిన బ్యాంకుల ద్వారా రాయితి తో రుణాలు మంజూరు చేయబడును. కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా( ఎస్ఎస్డి మరియు ఆర్‌పిఐ )అధ్యక్ష్యులు చౌడవరం సుబ్బ నరసయ్య తెలియజేసారు . ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎం ఈ అధికారులు జిల్లా అధికారులు నాగార్జున, ఐపీఓ రాజేష్ రెడ్డి, ఆర్ జే యస్ మరియు జెడ్ఈడి టీమ్ పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామికి ఘనంగా పూజలు చేసిన భక్తులు



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం స్థానిక రెడ్డివారి పల్లి బ్రిడ్జి దగ్గర ఉన్న అభయాంజనేయ స్వామికి మంగళవారం రోజున స్వామికి విశేషమైన పూజలు ఉదయం స్వామివారికి అర్చన అభిషేం అనంతరంస్వామివారికి తమలపాకులతో భక్తులు మాలగా చేసి స్వామివారికి సమర్పిస్తారు అంతేకాకుండా స్వామివారికి వడమాల అదేవిధంగా పప్పుల పిండి మొదలగునవి స్వామివారికి సమర్పిస్తారు. కోరిన కోరికలు తీర్చే అభయాంజనేయ స్వామిని భక్తులు దర్శించుకోవడం జరిగినది. స్వామివారికి మంగళవారం రోజున ఆదివారం రోజున విశేష పూజలు చేస్తారు.

# మద్యాన్ని నిత్యవసర వస్తువుగా మార్చిన ఘనత వైసీపీ పార్టీదే




- రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండటం వైసీపీకి నచ్చడం లేదు
- లిక్కర్ అక్రమాలు జరిగింది వైసీపీ హయంలోనే
- ప్రభుత్వ ఉపాధ్యాయులను మద్యం దుకాణాల దగ్గర కాపలా పెట్టిన ఘనత వైసీపీ హయంలోనే.. మీకు తెలియదా మాజీ ఎమ్మెల్యే గారూ
- జనసేన పార్టీ నాయకులు మాదాసు నరసింహ

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు గౌరవ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ,ఆదేశాలతో చిట్వేలి, మండలం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం, జనసేన పార్టీ నాయకులు మాదాసు నరసింహ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా గత రెండు రోజులుగా వైసిపి నాయకులు మద్యం పాలసీ విధానాలపై మాట్లాడుతూ కల్తీ మద్యం విక్రయిస్తున్నారని అలాగే కొత్త మద్యం పాలసీ విచ్చలవిడిగా ప్రైవేటు వ్యక్తులకు మద్యం దుకాణాలు కేటాయించారని గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారని ఇలా పొంతనలేని పనికిరాని విమర్శలు చేస్తూ కూటమి ప్రభుత్వాని చెడ్డ పేరు వచ్చేలా కుట్రలు పన్నుతున్నారని ఈ విషయాలన్నీ ఖండిస్తూ మంగళవారం, పాత్రికేయుల సమావేశం నిర్వహించినట్లు మాదాసు నరసింహ ,తెలిపారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ2019 నుండి 2024 సంవత్సరం వరకు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది అప్పుడు ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహిస్తుందని తెలిపారు కానీ మీ ఎన్నికల మేనిఫెస్టో ఒకసారి చూసుకుంటే బాగుంటుంది అని వైసిపి నాయకులకు వారి మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దశల వారీగా మద్యపాన నిషేధం చేస్తామని అయ్యా అమ్మ అంటూ ఎన్నికల వాగ్దానాల్లో తమ నాయకుడు చేసిన వాగ్దానాలు మీరు మరిచారా అని వైసిపి నాయకులకు గుర్తు చేశారు. వైసీపీ నాయకులుచెప్పేదొకటి చేసింది ఒకటి ప్రభుత్వ మద్యం దుకాణాలలో అమ్మకాలు జరిపితే నకిలీ మద్యం యదేచ్ఛగా అమ్మవచ్చు అని వేసిన కుయుక్తులు ప్రజలకు తెలియవా, కల్తీ మద్యం వల్ల ఎంతమంది అమాయక ప్రాణాలు గాల్లో కలిశాయో తెలియదా, ఉదాహరణకు కొరియో గ్రాఫర్ రాకేష్ మాస్టర్ బూమ్ బూమ్ బీరు బ్రాండ్ తాగి ప్రాణాలు వదల్లేదా ఇలా చెప్పు కుంటూ పోతే మీ పాపపు చిట్టాలు ప్రజలకు తెలుసు కాబట్టే మిమ్మల్ని 11 అసెంబ్లీ స్థానాలకు పరిమితం చేసి కూర్చోబెట్టారు. అంతేకాకుండా మద్యం కల్తీ కేసులు అంటూ మీరు చేసిన కుట్రలు ఈరోజు ఏమయ్యాయి వైసీపీ నాయకుడు జోగి రమేష్ చేసిన భారీ కుట్ర విఫలమై మీ మెడకు చుట్టుకుంటుంది. ఈ కల్తీ మద్యం కేసులో ఎవరిని వదిలే ప్రసక్తి లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పడం కూడా మీకు తెలిసిందే. వైసీపీ ప్రభుత్వంలో కల్తీ మద్యం విషయంలో సుమారు 3000 కోట్లకు పైగా మద్యం కుంభకోణం జరి గింది వాస్తవమా కాదా అని మిమ్మల్ని ప్రశ్నిస్తున్న వీటన్నిటిపై కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిట్ ద్వారా దర్యాప్తు జరుగుతున్న విషయం తెలిసిందే! ఇలా చెప్పుకుంటూ పోతే వైసీపీ వారు గత ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసినటువంటి అభివృద్ధిగానీ, సంక్షేమంగాని శూన్యం తమ పని అంతా దోచుకో దాచుకో అనే విధానం ద్వారా ప్రభుత్వాన్ని నడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఒక పీడిత ప్రభుత్వాన్ని పరిచయం చేసిన ఘనత వైసీపీ పార్టీది. ఇప్పటికైనా మీ కుట్రలను మీ కుతంత్రాలను చెల్లాచెదురు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు తమ యొక్క కుటిల బుద్ధులను తెలియపరిచేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కసరత్తులు ప్రారంభించిందని త్వరలో ఎవరెవరు ఈ కుట్రలు పాల్పడ్డారో బట్టబయలు అవుతుందనితెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నిదిశా దశ మార్చే నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మాత్రమే అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ రియాజ్ పురం సురేష్ మద్దూరి మన్మధ కొనిశెట్టి చక్రి కావేరి అవినాష్ పెద్దంగారి సాయిమాదాసు శివ నారకట్ల గంగయ్య పవన్ రాజు సింగనమాల శివశంకర్ పాల్గొన్నారు.

## చిట్వేలి,కోడూరు డబుల్ రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



### కలెక్టర్‌తో కలిసి తారు రోడ్ల నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** ఎన్నో దశాబ్దాల నుండి మరుగున పడ్డ చిట్వేలి కోడూరు డబల్ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్న విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, కలెక్టర్ తో కలిసి మంగళవారం, డబల్ రోడ్డు వేస్తున్న నాణ్యతను పరిశీలించారు. ఆర్ అండ్ బి అధికారులను క్షుణ్ణంగా రోడ్డు నాణ్యత విధి విధానాలపై కలెక్టర్ ఆరా తీశారు. పనులు వేగంగా పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్, మాట్లాడుతూ ఎప్పటినుండో డబల్ రోడ్డు ప్రజలకల నెరవేరబోతుందన్నారు. ప్రజలు రైతులు రవాణా విషయంలో వాహనాల్లో వెళ్లే ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు అన్న విషయం గుర్తించి కూటమి ప్రభుత్వం రాగానే డబల్ రోడ్డు పనులను గుర్తించి ప్రారంభించిన ఘనతకూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు,కూటమినాయకులు మాదాసు నరసింహ, మద్దూరి మన్మధ, వేణుగోపాల్ రెడ్డి, పెద్దంగారి సాయి, పురం సురేష్, పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్‌వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మైనింగ్ పేరిట ఇష్టారాజ్యంగా రాళ్ల తరలింపు



### దెబ్బతింటున్న చరిత్ర గల కోదండ రామాలయం

**వీరబల్లి మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలంలో మట్లి గ్రామం లో మైనింగ్ పేరిట రాళ్ల తరలింపునకు సిద్ధంగా గుత్తేదారులు మైనింగ్ పేరిట కొందరు వ్యాపారులు అరకొర అనుమతులు తీసుకుని ఇష్టారాజ్యంగా రాళ్లు పేల్చి సొమ్ము చేసుకుంటున్నారు. పరిసర ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిగ్గులు పేల్చాల్సి ఉన్న యథే చ్ఛగా పేలుస్తుండడంతో సమీప మట్లి తొగటపల్లి వాసులు ఆందోళన చెందుతున్నారు. పేలుడు ధాటికి సమీపంలోని కోదండ రామాలయం గోడలు సైతం కదులుతున్నాయని ప్రజలు చెబుతున్నారు.మట్లి గ్రామం దగ్గర్లో ఓ వ్యక్తి పేరిట మైనింగ్కు అనుమతి ఉంది. అక్కడ ఉంచిన బోర్డులో అనుమతి కాలం దెబ్బతింటున్న మట్టి కోదండ రామాలయం కేవలం ఏడాదికి మాత్రమే ఉంది. అనుమతులు పొందిన సంఖ్యలో ఆలయ సమీప స్థలాలు ఉన్నాయని.. అక్కడున్న గుట్టపై





రాళ్లు తీసుకెళ్లి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరో వైపు పంచాయతీ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉన్నా తీసుకోకపోవడం గమనార్హం. సంబంధిత మైనింగ్ అధికారులను విచారించగా అనుమతులున్న విషయం వాస్తవమేనన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరలించుకోవాలని సూచించి నట్లు చెప్పారు. ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తే అనుమతులు రద్దు చేస్తామన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు చెక్

### తుమ్మకొండ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో పోలీసులు



**చిట్వేలి ,మేజర్‌న్యూస్ :** ప్రశాంతమైన పల్లెల్లో అలజడి మొదలైందా లేక అల్లరి మూకల పనే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డు ఆపు లేకుండా పోయిందా ఎప్పుడూ లేనివిధంగా తుమ్మ కొండ గ్రామపంచాయతీ పై ఆ పరిసర ప్రాంతాల డ్రోన్ కెమెరాలతో జల్లెడ పడుతున్న పోలీసులు. మంగళవారం, మండల పరిధిలోని తుమ్మకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దట్టమైన ముళ్ళపదలు కొండలు కొండ రాళ్లు అక్కడ దర్శనం ఇస్తాయి. ఇటు మధ్యకాలంలో అక్కడ పేకాట ఆడుతూ ఏడు మంది దొరికిన విషయం తెలిసింది. చిట్వేలి మండలంలో ఎప్పుడు లేని విధంగా ప్రత్యేకంగా సాంఘిక కార్యకలాపాలపై కొ రాడా గోలిస్తున్న పోలీసులు ఇలా ఎందుకు చేస్తున్నారని అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. దీనికి కారణం లేకుండా పోలేదని పోలీసులవాదన. ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకే డ్రోన్ కెమెరాతో ఆ సాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతున్నామని పోలీసులు చెబుతున్నారు. రైల్వే కోడూరు రూలర్ సీఐ వెంకటేశ్వర్లు, చిట్వేలి ఎస్ఐ నవీన్ బాబు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రశాంతంగా ఉండవలసిన గ్రామాలలో ఇలాంటివి చోటు చేసుకున్నప్పుడు పరికరాలను వాడాల్సి వస్తుందని కూడా పోలీసులు అంటున్నారు. మఫ్టీలో ఆ ప్రాంతానికి వెళ్లి డ్రోన్ కెమెరాతో జల్లెడ పట్టారు. పేకాట, గంజాయి, కోడిపందాలు, నాటుసారా,వంటివాటిపైప్రత్యేకదృష్టిపోలీసులు నిర్వహిస్తున్నారు. దొంగతనాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పోలీసులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు డ్రోన్ కెమెరా ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేలం పాట ద్వారా ఆర్టీసీ ఆదాయం రూ 2 లక్షల 85 వేలు

**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు ద్వారామంగళవారం రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఆవరణంలో నిర్వహించిన వేలం పాటలో ఆర్టీసీకి రూ 2 లక్షల 85 వేలు ఆదాయం వచ్చినట్లు మదనపల్లి ఆర్టీవో అశోక్ ప్రతాప్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపో ఆవరణంలో 13 వాహనాలకు వేలం పాట నిర్వహించామన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి నిబంధనలు తెలియజేసిఈకార్యక్రమాన్నినిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ఇన్స్పెక్టర్‌వినోద్‌కుమార్,ఆర్టీసీసిఐకన్యాకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయం దగ్గర రోడ్డు ప్రమాదం

### ఇద్దరికీ తీవ్ర గాయాలు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ఒంటిమిట్ట రామాలయం దగ్గర మంగళవారం రాత్రి 7-30 కుజరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల మేరకు ఎర్రగుంట్లకు చెందిన జెసిబి ఆపరేటర్ ఒన్ను స్వామి రాజంపేటకు వెళ్లి తిరిగి బైక్ పై వస్తుండగా ఒంటిమిట్ట రామాలయం వెనుక వైపుకు రాగానే రోడ్డు దాటుతున్న ఒంటిమిట్టకు చెందిన మునికృష్ణను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ఒన్ను స్వామికి, మునికృష్ణకు తీవ్ర గాయాలు అయ్యాయి. మునికృష్ణను. రిమ్స్ కు తరలించారు. ఒన్ను స్వామికి గాయాలయ్యాయి ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న స్టాప్ నర్స్ శ్రావణి మాట్లాడుతూ పొన్ను స్వామికి. పెద్ద ప్రమాదం ఏమీ లేదని అతనికి చికిత్స చేశామని తెలిపారు.



# టమోటా రైతులను దగా చేస్తున్న మండీల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి



ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి

**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పరిధిలోని గుర్రంకొండ టమోటా మార్కెట్లో రైతులను దగా చేస్తున్న మండీల వ్యాపారులపై అధికారులు విచారించి తగు చర్యలు తీసుకొని టమోటా రైతులకు న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన సిపిఐ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిధిలోని గుర్రంకొండలో గల టమోటా మార్కెట్ యార్డులో మండీల యజమానులు రైతులను దగా చేస్తున్నారని చెప్పారు.రైతులు తాము కష్టపడి పండించిన 100 టమోటా బాక్సులను మార్కెట్ తీసుకెళ్తే అందులో 20 బాక్సులను జాక్పాట్ కింద తీసేయడం జరుగుతోందన్నారు.గత మూడు సంవత్సరాల క్రితం కూడా ఇలాగే జరుగుతోందని రైతులు చెప్పడంతో రైతు సంఘం నేతలు అక్కడికి వెళ్లి రైతులను విచారించడం జరిగిందన్నారు.అయితే అక్కడ ఉన్న రైతులు మాట్లాడుతూ ఈరోజు మీ వెంట వస్తే మరుసటి రోజు మా మండిల రావద్దు మీరు ఇష్టానుసారంగా అమ్ముకోండి అని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తారని రైతులు భయపడుతున్నారని ఆయన చెప్పారు.అక్కడ ఉన్న మండి యజమానులు విచారిస్తే ఇక్కడ ఎటువంటి అక్రమాలు జరగలేదని యజమానులు తెలియజేశారన్నారు.గుర్రంకొండ టమోటా మార్కెట్లో రైతులకు జరుగుతున్న అన్యాయంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా అప్పట్లో జిల్లా కలెక్టర్ మార్కింగ్ శాఖ ఏడిని పిలిచి ఆ సమస్యను చూడాలని చెప్పాడన్నారు.అయితే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు రైతులకు జరుగుతున్న అన్యాయంపై ఎటువంటి విచారణ జరపకుండా కాలయాపన చేస్తూ రైతులకు వ్యాపారాలకు మధ్య ఘర్షణలు ఘర్షణలు జరిగే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గుర్రంకొండ టమోటా మార్కెట్లో రైతులు జరుగుతున్న అన్యాయంపై ఎటువంటి చర్యలు తీసుకొని మార్కెట్ సెక్రటరీతో పాటు వ్యవసాయ మార్కింగ్ శాఖ ఏడి పై జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని టమోటా రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారులు వెంటనే చర్యలు తీసుకోక పోతే అక్కడున్న రైతులతో కలిసి పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాథ్ నాయుడు,కౌన్సిల్ సభ్యులు అంజద్ అలీ ఖాన్,రామాపురం మండలం అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి,కార్యదర్శి షబ్బీర్ భాష,రామాపురం మండల సిపిఐ కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.

# కూటమి ప్రతిష్టను మసకబార్చేందుకు వైఎస్సార్సీపీ కుట్రలు



- తప్పులు చేసి కప్పిపుచ్చుకోవడం ఆ పార్టీకి షరా మామూలే
- వైసీపీ కుట్రలను కూటమి నాయకులు తిప్పికొట్టాలి
- టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వేంకటేష్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కూటమి ప్రతిష్టను దెబ్బతీసేందుకు వైఎస్ఆర్సిపి కుట్రలు పన్నుతోందని,తప్పులు చేసి వాటిని కప్పిపుచ్చుకోవడం షరా మామూలేనని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వేంకటేష్ ఆరోపించారు.మంగళవారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు కార్మిక,కర్షక, బడుగు,బలహీన,మైనార్టీ వర్గాల శ్రేయస్సు కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు.అప్పటినుండి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రజా రంజక పాలన అందిస్తోందన్నారు.అయితే ఇటీవల తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకలచెరువు మండలంలో కల్తీ మద్యం తయారీ అంశం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించగా అందులో టిడిపి ఇన్చార్జ్ జయచంద్రా రెడ్డి ప్రమేయం ఉందని తెలియగానే పార్టీ అధిష్టానం అతనిని సస్పెండ్ చేసిందన్నారు.ఈ నిర్ణయమే తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు అద్దం పడుతోందన్నారు.ఈ కల్తీ మద్యం తయారీలో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్ధన్ రావు వైసీపీ నాయకుడు,మాజీ మంత్రి జోగి రమేష్ ఆదేశాల మేరకే కల్తీ మద్యం తయారీ చేయడం జరిగిందని తన వాంగ్మూలంలో పోలీసులకు తెలిపారని,ఇది వైఎస్సార్సీపీ,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదన్నారు. గతంలో వైసిపి నాయకులు అవినీతి,అక్రమాలకు అలవాటుపడిపోయి,ఆ వాసనలు ఇంకా పోలేదని విమర్శించారు.గతంలో అనేక కుట్రలు చేసి టిడిపిపై రుద్దిన విషయాలను ఆయన గుర్తు చేశారు. వివేకా హత్య కేసు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుపై మోపడం,కోనసీమలో కులాల మధ్య చిచ్చు పెట్టడం,కోడికత్తి డ్రామా, గులకరాయిదాడి,అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టడం వంటి కార్యక్రమాలను వైసిపీ చేసి వాటిని టిడిపిపై మోపిందన్నారు.2019 నుండి 2024 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆ పార్టీ సర్వనా శనం చేసిందన్నారు.ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని హితవు పలికారు.అనంతరం టిడిపి రాజంపేట మైనార్టీ అధికార ప్రతినిధి అన్వర్ బాషా మాట్లా డుతూ గత వైసిపి ప్రభుత్వం తన విధానాలతో ఏపీని భ్రష్టు పట్టిస్తే,సీఎం చంద్రబాబు నాయుడు తన ముందు చూపుతో రాష్ట్ర పరిస్థితులను చక్కదిద్దుతున్నారన్నారు.తప్పు చేసిన వారిని కూటమి ప్రభుత్వం ఎట్టిపరిస్థితులలోను వదిలి పెట్టదన్నారు.గతంలో అవినీతికి పాల్పడిన తప్పులు చేసిన అధికారులను, ప్రజా ప్రతినిధులపై మంత్రి నారా లోకేష్ బాబు రూపొందించిన రెడ్ బుక్ ద్వారా తగిన చర్యలు తీసుకుంటున్నా మన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఆయన విమర్శించారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని, లేనిపక్షంలో తగిన రీతిలో బుద్ధిచెబుతామని వారు హెచ్చరించారు.ఈకార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు గండికోట గణేష్ బాబు,గ్రామకమిటీ అధ్యక్షుడు బి.మల్లికార్జున,షేక్ ఇమామ్ సాబ్,మాజీ సర్పంచ్ లక్ష్మన్న,విద్యాసాగర్,గుర్రప్ప పాల్గొన్నారు.

# నిరుపేద దళిత, గిరిజనుల కడుపులు కొట్టొద్దు

తహసీల్దార్‌కు సిపిఐ బికేఎంయు విజ్ఞప్తి

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో ఓబుల వారిపల్లి మండలం రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట అనేక దఫాలుగా దళిత ,గిరిజనులకు భూ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని స్థానిక రెవెన్యూ కార్యా లయం ఎదుట ధర్నాలు చేసిన పోరాటాల ఫలితంగా ఓబులవారిపల్లి మండలం రెవెన్యూ తహసిల్దార్ యామిని రెడ్డి బాలిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ వైకోట పొలం 11/55 సర్వే నెంబర్‌లోదాదాపు222 ఎకరాలు ప్రభుత్వ భూమిని పరిశీలించిన అనంతరం అదే గ్రామపంచాయతీలో వీరం రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఆక్రమించిన దాదాపు100ఎకరాలపైబడి12 95/1,2,3,4,5,5/1.1294,1294/1,1293 గల నెంబర్లులో దాదాపు 100 ఎకరాలు ప్రభుత్వ భూమిని పరిశీలించారు.ఈసందర్భంగాతహసిల్దార్ యామినిరెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని నాపై అధికారులు సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి ఇక్కడ ప్రభుత్వ భూమి భూ కబ్జా జరిగినది వాస్తవేనని నా పై అధికారులకు ఈ సమస్యను తీసుకుపోయి ఇక్కడ జరిగినా భూ కబ్జాను అరికట్టి ఇక్కడ ఉన్న ఉన్న నిరుపేదలకు భూపంపిణీఅసైన్మెంట్‌కమిటీ ద్వారా పంచుతామని హామీ ఇచ్చారు. కామ్రేడ్ పండు గోలమణి, కామ్రేడ్ జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ 15 రోజులు లోగా ఈ భూ కబ్జాను అరికెట్టి నిరుపేద దళిత గిరిజనులకు పంచకపోతే అక్టోబరు ఆఖరులో భూ పోరాటాల ద్వారా మేమే నిరుపేదలకు భూ పంపిణీ కార్యక్రమం చేపడతామని వారన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ తహసిల్దార్ యామిని రెడ్డి తో పాటు ఆర్ఐ మల్లికార్జునరెడ్డి, వి ఆర్ ఓ రాజశేఖర్ రెడ్డి, మండల సర్వేయర్ నాగ లక్ష్మి , విలేజ్ సర్వేర్ మునేంద్ర , ఎస్ఐ మహేష్ నాయుడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండు గోల మణి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ జ్యోతి చిన్నయ్య ఓబులవారిపల్లెమండల కార్యదర్శి కామ్రేడ్ చింతలపూడినాగమ్మ బికేయంయు నియోజకవర్గ కార్యదర్శిఎంజయరామయ్యఓబులవారి పల్లిమండలకార్యదర్శిమల్లికా వెంకట్ రమణ ఉపాధ్యక్షులు కామ్రేడ్‌కటారిగోపాల్‌వెలుగుసుబ్బయ్య, బాలిరెడ్డిపల్లి శివాజీ నగర్ గిరిజనులు దాదాపు 150 మంది పల్లె ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# విద్యుత్తు షాక్‌తో రైతు మృతి



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అనంతసముద్రం పంచాయితీలోని పాపక్కగారి పల్లి గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై రైతు చిన్ని రెడ్డి చంద్రమోహన్ రెడ్డి(48) మృతి చెందాడు.వ్యవసాయపనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వస్తుండగా మోటారు పనిచేస్తుందో లేదోనని చెక్ చేస్తుండగా విద్యుత్తు షాక్ తగిలింది.. విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు చంద్రమోహన్ రెడ్డిని ఒక ప్రైవేటు వాహనంలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు ప్రభుత్వ వైద్యులు నిర్ధారించారు.. ఈయన సతీమణి లక్ష్మీదేవి జీవనోపాధికై ఇటీవల కువైట్ కు వెళ్ళింది. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారులు చిన్నవారు కావడంతో ఎలా జీవిస్తారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రమోహన్‌రెడ్డి మృతితో వారి కుటుంబం రోడ్డున పడింది. పాపక్కగారిపల్లే లోని అందరికీ తలలో నాలుకైనా చంద్రమోహన్ రెడ్డి మృతి చెందడంతో పాపక్క గారి పల్లెలో విషాదఛాయలు అలుము కున్నాయి. పుల్లంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఒంటిమిట్ట రామయ్య హుండీ ఆదాయం లెక్కింపు



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఆంధ్ర భద్రాద్రిగా విరాజుల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి హుండీ ఆదాయాన్ని మంగళవారం ఆలయ టీటీడీ అధికారులులెక్కించారు. ఈలెక్కింపులోసెప్టెంబర్9 నుండి అక్టోబర్ 14 వరకు స్వామివారిదర్శనార్థంవచ్చి తమ కోర్కెలు తీర్చాలంటూ స్వామివారి హుండీలో భక్తులు వేసిన కానుకలను లెక్కించినట్లు అధికారులు తెలిపారు. ఈ లెక్కింపులో రూ.7,45,356 వచ్చినట్లు ఆలయ టీటీడీ అధికారులు వెల్లడించారు.